రంగనాథ స్వామి దేవాలయంలో త్రాగునీటి బోరు ఏర్పాటు

విశాలాంధ్ర - అనందపురం: మండలంలోని గుడిలోవ శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో భక్తులు ఇబ్బంది దృష్ట్యా తాగునీటి బోర్ వెల్ వసతి ఏర్పాటు చేయాలని ఉద్దేశంతో చందక శివ ఆధ్వర్యంలో మహంతి రమాదేవి సొంత నిధులతో సుమారు లక్ష రూపాయలతో శుక్రవారం త్రాగునీటి బోరు ఏర్పాటు చేశారు. గుడిలోవ దేవస్థానంలో ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని ఈ సందర్భంగా రమాదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో చందక శివ, కొణితల సంతోష్, శేఖర్, సోమనాయుడు, వెంకట్రావు రమణ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ స్ఫూర్తితో కూటమి పాలన

అంబేద్కర్‌కు నివాళులర్పించిన సీఎం చంద్రబాబు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు సందర్భంగా టిడిపి కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నేతలు, కార్యకర్తలు సమక్షంలో ఘనంగా వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా సీఎం చంద్రబాబు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ స్ఫూర్తితో రాష్ట్రంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు కార్యకర్తలకు తెలియజేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, మంత్రులు డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, కొల్లు రవీంద్ర, వంగలపూడి అనిత, ఎంపీ శ్రీభరత్, శాసనసభ విప్ పి.గణబాబు, శాసనమండలి విప్ వేపాడ చిరంజీవిరావు, ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణమూర్తి, వెలగపూడి రామకృష్ణబాబు, వీఎమ్మార్డీఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్, టిడిపి విశాఖ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ చైర్మన్, దక్షిణ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి సీతంరాజు సుధాకర్, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతబ్బాయి, రోడ్లు భవనాల చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ దొన్నుదొర, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎండి నజీర్, ఎస్సీ సెల్ కార్యదర్శి పుచ్చ విజయకుమార్, నాయకులు ఈతలపాక సుజాత, గాదు చిన్నికుమారిలక్ష్మి, పీలా శ్రీనివాసరావు, లొడగల కృష్ణ, గొంపా కృష్ణ, పాడుగు కుమార్, తమ్మిన విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డీప్ టెక్నాలజీతో ప్రజారోగ్య రంగంలో విశేష మార్పులు

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: డీప్ టెక్నాలజీ సాధనాలు వైద్య సేవల రూపురేఖలను సమూలంగా మారుస్తాయని, పేద ప్రజల జీవితాలలో వెలుగులు తీసుకొస్తాయని వైద్య విద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ చెప్పారు. 'గ్లోబల్ ఫోరం ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్' ఆధ్వర్యంలో విశాఖలో జరుగుతున్న 'డీప్ టెక్ కాన్‌క్లేవ్-2024'లో సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త సాంకేతిక పరిష్కారాలతో ప్రజలందరికీ సమానమైన ఆరోగ్య సంరక్షణ సేవలు అందుబాటులో వస్తాయన్నారు. ఒక వ్యక్తి ఆరోగ్యం ఆ కుటుంబానికి, రాష్ట్రానికి, దేశానికి చాలా కీలకమని చెప్పారు. ప్రజల ఆరోగ్యం రాష్ట్ర, దేశ ఆర్థిక వృద్ధిపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుందని విశ్వవ్యాప్తంగా అంగీకరించారని మంత్రి చెప్పారు. ఆరోగ్య సేవల విషయంలో రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా ఇప్పటికీ అనేక సవాళ్లు ఉన్నాయని వెల్లడించారు. ఈ సవాళ్లకు ఆధునిక సాంకేతికత పరిష్కారాలు సూచిస్తుందన్నారు. డీప్ టెక్నాలజీ స్వీకరణకు మన రాష్ట్రం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. మన రాష్ట్రంలో 10,000కు పైగా గ్రామ స్థాయి హెల్త్ క్లినిక్‌లు, సుమారు 1,700 గ్రామీణ, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, దాదాపు 250 జిల్లా, ఏరియా ఆసుపత్రులు, ప్రభుత్వ జనరల్ హాస్పిటళ్లు, ఇతర స్పెషాలిటీ ఆసుపత్రులు ఈ విలువైన డేటాకు మూలాలుగా ఉన్నాయని వివరించారు. ఈ సదస్సులో ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి ఏమిటి కృష్ణ బాబు పాల్గొన్నారు.

డీప్ టెక్ సదస్సులో ఏడు ఎంవోయూలు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖ వేదికగా శుక్రవారం జరిగిన డీప్ టెక్ సదస్సులో జి.ఎఫ్.ఎస్.టి.(గ్లోబల్ ఫోరం ఫర్ సస్టైనబుల్ ట్రాన్స్ఫర్మేషన్)కు వివిధ కంపెనీల మధ్య ఏడు ఒప్పందాలు జరిగాయి. విద్య, వైద్య రంగాల్లో టెక్నాలజీ, అడ్వాన్స్‌డ్ స్టడీస్, మహిళా సాధికారత తదితర అంశాలపై జి.ఎఫ్.ఎస్.టి.తో సమగ్ర, జీఎస్సార్, ఫ్లూయింట్ గ్రిడ్ లిమిటెడ్, జర్మన్ వర్సిటీ ఒప్పందాలు చేసుకోగా, గేమ్ కంపెనీ రెండు ఎంవోయూలు చేసుకుంది. అలాగే సీఎంఎస్ కంపెనీతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు ఆయా కంపెనీల ప్రతినిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఎంవోయూలకు సంబంధించిన పత్రాలను మార్చుకున్నారు.

సీఎం చంద్రబాబుకు ఘన వీడ్కోలు...

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: రెండు రోజుల పర్యటన అనంతరం విశాఖ నుండి విజయవాడ తిరుగు ప్రయాణంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయంలో శుక్రవారం సాయంత్రం ఘనంగా వీడ్కోలు పలికారు. రాష్ట్ర మంత్రి డి. బాల వీరాంజనేయ స్వామి, పార్లమెంట్ సభ్యులు ఎమ్.శ్రీభరత్, శాసనసభ్యులు పి వి జి ఆర్ నాయుడు, పల్లా శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చి , జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీలేఖ తదితరులు విమానాశ్రయానికి చేరుకున్న ముఖ్యమంత్రికి ఘనంగా వీడ్కోలు పలికారు. అనంతరం శుక్రవారం సాయంత్రం 6-28 గంటలకు ప్రత్యేక విమానంలో ముఖ్యమంత్రి విజయవాడ బయలుదేరి వెళ్లారు.

గాజువాకలో సియా ఫైన్ సిల్వర్ జ్యువెలరీ ప్రారంభం

విశాలాంధ్ర - విశాఖపట్నం: గాజువాకలో పెరుగుతున్న ఆభరణాల ప్రపంచంలోనికి మరో సరికొత్త నగల దుకాణం "సియా ఫైన్ సిల్వర్ జ్యువెలరీ" చేరినది. 'గాజువాక అత్యంత కూడలి ప్రాంతంలో "సియా ఫైన్ సిల్వర్ జ్యువెలరీ" షోరూంను శ్రీకన్య గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ కేతవరపు గురుమూర్తి ప్రారంభోత్సవం చేసారు. గాజువాక ప్రాంత ప్రజలకు అద్భుతమైన మరియు ఆకర్షణీయమైన హసకళా నైపుణ్యత ప్రతిబింబించు ఆభరణాలు అందించాలనే లక్ష్యంతో ఈ షోరూం ప్రారంభించినట్లు నిర్వాహకులు ఈ సందర్భంగా వివరించారు. ఈ నూతనంగా ప్రారంభించిన షోరూం నందు సాంప్రదాయత, కళాత్మకత సమ్మిళితమైన చూడముచ్చట గొలిపే అద్భుతమైన వెండి ఆభరణాలు లభిస్తాయి. షోరూం ను నూతనంగా ప్రారంభించిన సందర్భంగా యాజమాన్యం వారు ఖాతాదారులకు ప్రత్యేక ఆఫర్లను ప్రకటించారు. రూ.1,00,000/- కొనుగోలుపైన 1 గ్రాము బంగారు నాణెం, రూ.50,000/- కొనుగోలు పైన అర గ్రాము బంగారు నాణెం మరియు రూ.10,000/- కొనుగోలు పైన 10 గ్రాముల వెండి నాణెం మరియు రూ.5,000/- కొనుగోలు పైన 5 గ్రాముల వెండి నాణెంను ఉచితంగా అందజేస్తారు. సియా ఫైన్ సిల్వర్ జ్యువెలరీ ఖాతాదారులకు విస్తృత శ్రేణిలో అందంగా రూపొందించిన వెండి ఆభరణాలను అందించుటకు కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా ఆ స్టోరీ ప్రతినిధులు చెప్పారు.

క్లీన్ క్లౌడ్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభం

విశాలాంధ్ర - పీయం పాలెం: మధురవాడలో క్లీన్ క్లౌడ్ ఐటీ ట్రైనింగ్ సెంటర్‌ను మాలతాంబ విద్యానికేతన్ అధినేత సునీల్ మహంతి చేతులు మీదుగా శుక్రవారం ప్రారంభించారు. విశాఖలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాల్లో సాఫ్ట్ వేర్ ఒకటి. భవిషత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని సాఫ్ట్ వేర్ కోర్సులలో శిక్షణ ఇస్తూ వారికి ఉద్యోగాలలో చేరేందుకు తగిన మార్గాన్ని చూపుతామని క్లీన్ క్లౌడ్ సీఈఓ యశ్వంత్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సునీల్ మహంతి మాట్లాడుతూ విశాఖకి ఇటువంటి ట్రైనింగ్ సెంటర్‌లు ఆవశ్యకత ఎంతైనా అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పీఎం పాలెం సీఐ బాలకృష్ణ మాట్లాడుతూ విద్యారులు వారి నైపుణ్యాన్ని పెంచుకోవడానికి ఇటువంటి ట్రైనింగ్ సెంటర్‌లు దోహదపడతాయని యువత వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కేజీబీవీని సందర్శించిన డీఈఓ

విశాలాంధ్ర - భీమిలి: భీమునిపట్నం మండలం గొల్లలపాలెంలో ఉన్న కస్తూరీబా గాంధీ బాలికల విద్యాలయాన్ని డీఈఓ ప్రేమ్ కుమార్ సందర్శించి మెగా పేరెంట్ టీచర్ కార్యక్రమం ఏర్పాట్లు గురించి అడిగి తెలుసుకున్నారు. పేరెంట్ టీచర్ కమిటీకి సంబంధించిన కమిటీలు పరిశీలించారు. విద్యార్థులు ఒక లక్ష్యం పెట్టుకుని, పబ్లిక్ పరీక్షలకు మంచిగా సిద్ధపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జీసీడీఓ కలిషా బేగం, విద్యాలయం ప్రిన్సిపాల్ గంగా కుమారి ఉన్నారు.

వైభవంగా స్నపన తిరుమంజనం

విశాలాంధ్ర - సాగర్‌నగర్: రుషికొండలో గల శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వెంటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం శ్రీవారి శ్రవణ నక్షత్రం సందర్భంగా స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ముందుగా శ్రీవారి ఉత్సవవ మూర్తులను మంగళవాయిద్యాల నడుమ ఆలయ ప్రాంగణంలో ప్రతిష్టించి, టిటిడి అర్చకులు ఆధ్వర్యంలో ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి పలు అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అర్చకులు, వేద పండితులు, అధికారులు, ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర - గాజువాక: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి డా.బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు, 72వ వార్డు కార్పొరేటర్ ఏ.జె.స్టాలిన్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు శుక్రవారం వంద అడుగుల రోడ్డు లోని అంబేద్కర్ పార్కులో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు స్టాలిన్ ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు డా.బిఆర్ అంబేద్కర్ చేసిన సేవలు మరువ రానివన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు అప్పారి విష్ణుమూర్తి, పి.దుర్గారావు, డి.మల్లేశ్వరరావు, ఏ.శ్రీలక్ష్మి, పిల్లా సూర్య పద్మ, కల్పన, డా. ఎం.రమేష్ కుమార్, టిడిపి నాయకులు సొలాపు రామారావు, సీపీఎం నాయకులు కె.కిరీటం, ఇమ్మానియేల్, ఎన్.వి.సరోజినీ పాల్గొన్నారు.

పెదగంట్యాడ: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా 75వ వార్డు ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట

రమణారెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. 75వ వార్డు సమన్వయకర్త ములకలపల్లి పెంటయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు పెద్దాడ సోము నాయుడు, గంట్యాడ పోలయ్య, బేకేటి అప్పారావు, పెదపూడి అప్పల స్వామి, పులి శ్రీరామ రెడ్డి, మొల్లి అప్పారావు, పులి సురేష్ రెడ్డి (బాబీ), బస అప్పల రెడ్డి, ఈశ్వరరావు, ముద్దుర్తి శ్రీరామ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి: కాషాయి శక్తుల కుట్రల నుండి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం అందరిపైన ఉందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు

ఆర్.శ్రీనివాసరావు, అఖిల్ భారత యువజన సమాఖ్య జిల్లా కార్యదర్శి వై. రాంబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. డా బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా పెందుర్తి మండల పరిషత్ కార్యాలయ వద్ద గల ఆయన విగ్రహానికి వారు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి అంబేద్కర్ కమిటి నిర్మించిన రాజ్యాంగాన్ని రద్దు చేసి దేశ ప్రజలపై మనుధర్మ శాస్త్రాన్ని బలవంతంగా రుద్దేందుకు కుట్ర చేస్తున్నాయని మండిపడ్డారు. దీనికి వ్యతిరేకంగా అంబేద్కర్ స్ఫూర్తితో పోరాడుతున్నామని స్పష్టం చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎ.ఐ.వై.ఎఫ్ జిల్లా కార్యదర్శి వై.రాంబాబు, సీపీఐ పెందుర్తి ఏరియా కార్యదర్శి ఎన్.అసిరినాయుడు, పార్టీ సభ్యులు ఎం.రాము, పి.సిమ్మరావు, కృష్ణ, డి.తాతారావు పాల్గొన్నారు.

మల్కాపురం: దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి నిర్వహించారు. 61వ వార్డు మల్కాపురం సీపీఐ గ్రామ మండలిలో డాక్టర్ బి.ఆర్

అంబేద్కర్ చిత్రపటానికి పశ్చిమ నియోజకవర్గం కార్యదర్శి సత్యాంజనేయ, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి గుడాల రాంబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ అంబేద్కర్ సేవలు మరువ లేనివని కొనియాడారు. కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ జిల్లా నాయకులు టి.కామేశ్వరరావు, మండే సత్యనారాయణ, బి.వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ పోర్టు అథారిటీలో

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: భారత రత్న డా. బి.ఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను విశాఖపట్నం పోర్ట్ అథారిటీ లోని కాన్వెంట్ జంక్షన్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విశాఖ పోర్టు ఎస్సీ, ఎస్టీ అధికారుల సంక్షేమ సంఘం

నిర్వహించగా, సంఘ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి పర్యవేక్షించారు. పోర్టు చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు, ప్రధాన విజిలెన్స్ అధికారి, విభాగాధిపతులు అధికారులు, సిబ్బంది డా. అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా డా. అంగముత్తు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా డా. అంబేద్కర్ చేసిన విశేష సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్ర మంలో పోర్ట్ ఉన్నతాధికారులు, సిబ్బంది, పోర్ట్ కార్యదర్శి టి.వేణుగోపాల్ పాల్గొన్నారు.

తగరపువలస: తగరపువలసలోని ఏఐటీయూసీ, సీపీఐ ఆఫీసు జిఆర్ భవన్‌లో కొండపు ఈశ్వరరావు అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి జరిగింది. ఈ

కార్యక్రమంలో కార్యకర్తలందరూ పాల్గొని అంబేద్కర్‌కి ఘన నివాళి అర్పించారు. ఇటీవల చనిపోయిన ఉజ్జూరు వెంకటరావు, తూతుకు సోమరాజు, అలంక రాము లకు నివాళులర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో కొండపు ఈశ్వరావు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మేధావుల్లో అంబేద్కర్ ఒకరని అన్నారు. ఈ కార్యక్రమంలో అప్పలరాజు, వీర్రాజు రామ్ పైడి, గోవింద, ఆదినారాయణ, ముత్యాలు, సూరిబాబు, రాము, రామారావు, అప్పారావు, చిన్నారావు, చిల్లారు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురం: మండలంలోని పలుచోట్ల అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. వేములవలస కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి వైసీపీ నాయకులు ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం వైసిపి ఇన్‌చార్జ్ ముత్తంశెట్టి మహేష్, జెడ్పీటీసీ కోరాడ

వెంకట్రావు, మండల పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, పాండ్రంకి అప్పారావు, బంక కృష్ణం నాయుడు, పినిశెట్టి సింహాచలం నాయుడు, దోల ఆనంద్ బాబు, కోరాడ అప్పలస్వామి నాయుడు, జగన్, దాము, రాంబాబు, దళిత నాయకులు ప్రొఫెసర్ సుబ్బారాయుడు, డివిజనల్ ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్లు బోనెలు ఏసేపు, దుమ్మెద అప్పలసూరి, జలగడుగుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఏ.ఐ.ఎస్.ఎఫ్ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో

విశాఖపట్నం: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యు. నాగరాజు అన్నారు. అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఏయూలోని విగ్రహానికి ఏ.ఐ.ఎస్.ఎఫ్ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా

ఆలిండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి యు.నాగరాజు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అణగారిన వర్గాల కోసం ఎంతో కృషి చేశారని ఆయన ఒక సంఘసంస్కర్త అని అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే ఈ భారత దేశంలో అన్ని వర్గాల ప్రజలు తమ హక్కులను పొందగలుగుతున్నారని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి జే.అభిషేక్, కమిటీ యూనివర్సిటీ ఉపాధ్యక్షులు కంజీర, శివ రాజ్ కుమార్, సహాయ కార్యదర్శులు: పవన్ కళ్యాణ్, ఆదర్శ్, నాయకులు తేజ, చైతన్య, రాజు, మహేష్, శ్రీకాంత్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

గీతంలో దక్షిణ భారత చదరంగ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర - మధురవాడ: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆతిథ్యంలో భారతీయ విశ్వవిద్యాలయాల సంఘం (ఎఐయు) దక్షిణ మండల (సౌత్‌జోన్) పరిధిలోని 5 రాష్ట్రాలకు చెందిన అంతర్ విశ్వవిద్యాలయాల మధ్య మహిళల చదరంగం పోటీలను శుక్రవారం గీతం ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, గీతం కార్యదర్శి ఎమ్.భరద్వాజ ముఖ్యఅతిథిలుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా గౌతమ్‌రావు మాట్లాడుతూ ఈ చదరంగం పోటీ ద్వారా మహిళలు మధ్య స్ఫూర్తిని, సమాన అవకాశాలను పెంపొం దించేందుకు ఇది గొప్ప వేదికగా మారనుందన్నారు. గీతం క్రీడా విభాగం డైరక్టర్ డాక్టర్ యు.విజయకుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తమిళనాడు, కర్ణాటక, కేరళ మహిళా 300 మంది క్రీడాకారులతో పాటు 100 మంది మేనేజర్లు, 10 మంది అధికారులు పోటీలకు హాజరయ్యారని ఆయన వెల్లడించారు. ఈ పోటీలలో విజేతలు త్వరలో జరగనున్న జాతీయ స్థాయి మహిళల చదరంగం పోటీలకు అర్హత సాధిస్తారన్నారు.

కార్యక్రమంలో జిమ్‌సర్ ప్రోవైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి, గీతం విద్యార్థి విభాగం డీన్ ప్రొఫెసర్ బాలాకుమార్, గీతం క్రీడా విభాగం మేనేజర్ రితేష్ సిన్హ, వివిధ క్రీడా విభాగాలకు చెందిన కమిటి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో ఆర్టీసీ క్రీడా పోటీలు

విశాలాంధ్ర బ్యూరో - సాగర్‌నగర్: విశాఖపట్నం వేదికగా అఖిల భారత రవాణా సంస్థల క్రీడా పోటీలను ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు ప్రారంభించారు. దేశంలోని సుమారు వివిధ రాష్ట్రాలకు చెందిన 19 ఆర్టీసీలకు చెందిన ఉద్యోగులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. కైలాసగిరిలో జరిగిన అఖిల భారత ప్రజా రవాణా సంస్థల క్రీడా మహోత్సవానికి గౌరవ అతిథిగా రాష్ట్ర డి.జి.పి. ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. ఎం.డి., వైస్ చైర్మన్ సిహెచ్.ద్వారకా తిరుమలరావు హాజరయ్యారు. ప్రత్యేక అతిథులుగా ఆర్టీసీ విజయనగరం జోనల్ చైర్మన్ దొన్ను దొర, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి.సూర్య కిరణ్ పాల్గొన్నారు. అంగరంగ వైభవంగా ఈ క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. సంస్థ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థల నడుమ స్నేహ పూర్వక వాతావరణంలో జరుగుతున్న ఈ క్రీడల నిర్వహణ వలన రవాణాలో పోటీతో పాటు స్నేహంగా కూడా కలిసే ఉంటామనే గొప్ప సందేశం అన్ని ఆర్టీసీలకు చేరువయ్యిందని పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర డి.జి.పి ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. ఎం.డి. సిహెచ్.ద్వారకా తిరుమలరావు మాట్లాడుతూ విశాఖపట్నంలో సుమారు వివిధ రాష్ట్రాల ఆర్టీసీల ఉద్యోగులు క్రీడా పోటీలకు హాజరవ్వడం ఆనందంగా ఉందన్నారు. వారిలో 127 మంది మహిళా ఉద్యోగులు ఉండడం నిజంగా గొప్ప విషయమని తెలిపారు. 800 మీటర్ల పురుషుల పరుగు పందెం విభాగంలో మొదటి స్థానంలో నిలిచిన ఎంవీవీకే ఆర్టీసీ ఉద్యోగి ఎ.ఆర్. చంద్ర శేఖర్, ద్వితీయ స్థానంలో నిలిచిన ఉత్తరాఖండ్ ట్రాన్స్ పోర్ట్ కార్పోరేషన్ ఉద్యోగి అమిత్ శైనిలను మెడల్స్‌తో సత్కరించారు. ఏపిఎస్ఆర్టిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (అడ్మినిస్ట్రేషన్) జి.వి.రవివర్మ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఏ.అప్పల రాజు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (జోన్-1) ఏ.విజయకుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (జోన్-1) జి.విజయరత్నం తదితరులు పాల్గొన్నారు. 3 రోజులపాటు జరగనున్న ఈ జాతీయ స్థాయి క్రీడలలో షాట్ పుట్, డిస్కస్ త్రో, జావలిన్ త్రో, లాంగ్ జంప్, 100, 200, 400, 800, 1500 మీటర్ల పరుగు పందెం, ఫాస్ట్ వాక్ వంటి విభాగాల్లో ఉద్యోగులు పాల్గొంటున్నారు.

మహారాజశ్రీ గౌరవ విశాఖపట్నం 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

E.P. 81/2017 In O.S. 450/2012

బిట్వీన్:

కొణతాల సూరి జగ్గారావు....Dhr

అండ్:-

పూజారి హైమావతి వగైరాలు...JDrs

ఆర్డర్ 21 రూల్ 34CPC నోటీసు

To,

8వ JDr.- పూజారి శ్యామ్‌సుందర్ తండ్రి లేటు గణపతిరావు, హిందూ, వయస్సు 43 సం.లు, డోర్ నెం.39.33.71/1/4 పూజారి దలప టవర్స్, మాధవదార, విశాఖపట్నం.

9వ JDr.- పూజారి సూర్యచంద్రమౌళి, తండ్రి లేటు గణపతిరావు, హిందూ, వయస్సు 38 సం.లు, డోర్ నెం.39-33-72/1/4 పూజారి దలవ టవర్స్, మధవదార, విశాఖపట్నం.

పై నెంబరు EP 81/2017లో శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం తే 27.12.2024దికి వాయిదా వేసి యున్నారు. కావున ఆ రోజు ఉదయం 10.30 ని.లకు మీరు స్వయంగా గాని, లేక మీ తరవున లాయరుగారు గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. మీరు హాజరు కానిచో మీ పరోక్షమందు పై నెంబరు EPని తీర్మానించబడును.

ఎఎస్‌వి ప్రసాద్,
అడ్వకేట్, అనకాపల్లి

పిల్లల్లో వచ్చే జెనెటిక్ క్యాన్సర్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం: పిల్లల్లో వచ్చే జెనెటిక్ క్యాన్సర్లు ముందస్తు గుర్తింపుపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ శుక్రవారం కింగ్ జార్జ్ ఆసుపత్రి ఆంకాలజీ, పిడియాట్రిక్ విభాగపు వైద్యులతో సర్జరీ గ్యాలరీ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ వి.రవి, మెడికల్ ఆంకాలజీ విభాగాధిపతి డాక్టర్ కె.శిల్ప, పిల్లల వైద్య విభాగాధిపతి డాక్టర్ బి.ఎస్.చక్రవర్తి, పిల్లల విభాగం వైద్యులు రత్నకుమారి, డాక్టర్ సందీప్‌లు హాజరైన ఈ సమావేశానికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం, ఆదిలక్ష్మి త్రిపర్ణలు అధ్యక్షత వహించారు. ముందుగా వీరు వైద్యుల నుండి వివిధ రకాల క్యాన్సర్లు బారిన పడిన పిల్లలకు ఎన్ని పడకల్లో వైద్యం అందిస్తున్నారు, ప్రస్తుతం ఉన్న బెడ్లు సరిపోతున్నాయా, ఇంకా అవసరముందా, క్యాన్సర్ వ్యాధి నిర్ధారిత ప్రత్యేక లేబరటరీ ఆసుపత్రిలో ఉందా, 3,4,ఏళ్లు లోపు పిల్లల్లో వచ్చే క్యాన్సర్లు ఎన్ని రకాలు, కుటుంబ సభ్యుల వంశ పారంపర్యంగా వచ్చే క్యాన్సర్లు ఎన్ని రకాలు తదితరాలపై ఆరా తీశారు. పిల్లల్లో ఎక్కువ శాతం ఏ రకం క్యాన్సర్ ప్రబలుతుందో పరిశీలనకు వచ్చిందా, ముందస్తుగా క్యాన్సర్ వ్యాధుల బారినపడకుండా కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన హెచ్.పి.వి.సెర్వా వ్యాక్సిన్ అందుబాటులో ఉందా, ఈ వ్యాక్సిన్ 9-14 వయస్సుల వారికి, 15 ఏళ్ల పైబడిన వారికి ఎన్ని డోసులు అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఆంకాలజి విభాగాధిపతి డాక్టర్ శిల్ప,పిల్లల వైద్య విభాగాధిపతి డాక్టర్ చక్రవర్తిలు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ నిర్వహించిన సమీక్షలో పలు కీలకాంశాలు చర్చించడం హర్షణీయమని అన్నారు. కమిషన్ సూచించిన వివిధ అంశాల అమలుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి బి.హెచ్.లక్ష్మి, ఐ.సి.పి.ఎస్.ప్రతినిధులు బి.మమత, ఆనంద్, శకుంతల, ఆసుపత్రి అడ్మినిస్ట్రేషన్ సూపరింటెండెంట్ జవహర్, ఒన్ స్టాప్ సెంటర్ ప్రతినిధి శరణ్య, మాలతి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య శాఖ మంత్రికి శంకర్ ఫౌండేషన్ ఘన స్వాగతం

విశాలాంధ్ర – పెందుర్తి : విశాఖపట్నం పర్యటనకు వచ్చిన వైద్య ఆరోగ్య, కుటుంబ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు, విమానాశ్రయంలో నాయుడు తోట వద్ద గల శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి డిప్యూటీ జనరల్ మేనేజర్ కే.బంగార్రాజు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శంకర్ ఫౌండేషన్ సేవలు, ముఖ్యంగా ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగులకు అందిస్తున్న వైద్య సేవలను మంత్రికి ఆయన వివరించారు. శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి సేవలను తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ, సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఆసుపత్రిని సందర్శించాల్సిందిగా డీజీఎం బంగారు రాజు ఆహ్వానించగా మంత్రి సానుకూలంగా స్పందించారు. అనంతరం మంత్రిని శాలువాతో సత్కరించి పూలబుకే అందించి కృతజ్ఞతలు తెలియజేశారు.

భాస్కర్ విద్యా నికేతన్‌లో బ్లూ డే సెలబ్రేషన్స్

విశాలాంధ్ర – పెదగంట్యాడ: చట్టివానిపాలెం భాస్కర్ విద్యానికేతన్ స్కూల్లో నర్సరీ, యల్ కె జి, యూకెజి తరగతుల చిన్నారులు బ్లూ డే సెలబ్రేషన్స్ (నీలి రంగు వేడుకలు) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా పాఠశాల డైరెక్టర్ పాలవలస భాస్కరరావు మాట్లాడుతూ జీవితంలో నీలి రంగు ప్రాముఖ్యతను వివరించారు. ప్రశాంతతకు, శాంతికి, సురక్షితానికి, నమ్మకానికి నీలి రంగు చిహ్నమని విద్యార్థులకు తెలియజేశారు. ఆకాశం, సముద్రం నీలి రంగులో ఉండి ప్రపంచ మానవాళికి ప్రశాంతతను అందిస్తున్నాయన్నారు. వ్యాపార ప్రకటనలకు బ్లూ కలర్ వినియోగించి నమ్మకం కలిగిస్తారని, అదేవిధంగా ఇండియన్ ఆర్మీ, నేవీ ఉద్యోగులు బ్లూ కలర్ దుస్తులు ధరించి దేశ రక్షణకు నమ్మకం కలిగిస్తారని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నీలి రంగు దుస్తులు ధరించి, నీలి రంగు పండ్లు, పువ్వులు, వివిధ రకాలైన ఆకృతులను తయారు చేసి వాటి యొక్క విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినిలు వై.శైలజ, బి.హేమలత, కె.మణి, యస్.శిరీష, బి.సునీత పాల్గొన్నారు.

ఈడీజీఈ శామ్‌సంగ్ టెక్ సొల్యూషన్ విజేతలు వెల్లడి

విశాలాంధ్ర – విశాఖపట్నం: ప్రముఖ ఎలక్ట్రానిక్స్ సంస్థ శామ్‌సంగ్ శామ్‌సంగ్ ఈడీజీఈ ప్రోగ్రాం తొమ్మిదవ ఎడిషన్ విజేతలను ప్రకటించింది. (ఎంపవరింగ్ డ్రీమ్స్ గెయినింగ్ ఎక్సలెన్స్), దాని వార్షిక ఫ్లాగ్‌షిప్ క్యాంపస్ ప్రోగ్రామ్, ఇది వేలాది మంది తెలివైన యువకులకు వారి వ్యాపార చతురత, వ్యూహాత్మక ఆలోచన మరియు నాయకత్వ నైపుణ్యాలను ప్రదర్శిం చడానికి అవకాశాలను అందిస్తుందని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. ఈ సంవత్సరం, టాప్-టైర్ బీ-స్కూల్స్, ఇంజనీరింగ్ కాలేజీలు, డిజైన్ స్కూల్‌లతో సహా 40 ప్రముఖ క్యాంపస్‌ల నుండి 15,000 మంది విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. దేశంలోని కొంతమంది తెలివైన విద్యార్థులు తమ నైపుణ్యాలను ప్రదర్శిస్తూ, ఆవిష్కరణ, సహకారం యొక్క స్ఫూర్తిని ప్రతిబిం బించారు. గురుగ్రామ్‌లో జరిగిన గ్రాండ్ ఫినాలేలో కార్యక్రమంలో సాంసంగ్ అధ్యక్షులు జెబి పార్క్ శామ్ సంగ్ ఇండియాలోని ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

'9 నుంచి ఇసుజు ఐ-కేర్ వింటర్ క్యాంప్' విడుదల

విశాలాంధ్ర – విశాఖపట్నం: అసాధారణమైన, అసమానమైన యాజమాన్య అనుభవాన్ని అందించడంలో తన నిబద్ధతను కొనసాగిస్తూ, ఇసుజు మోటార్స్ ఇండియా దేశవ్యాప్తంగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఇసుజు ఐ-కేర్ వింటర్ క్యాంప్'ను ప్రకటించింది. ఇసుజు డి-మాక్స్ పికప్‌లు మరియు ఎస్‌వియూల శ్రేణి కోసం రూపొందించబడిన ఈ సేవా శిబిరం దేశవ్యాప్తంగా ఉన్న ఇసుజు వాహన యజమానులందరికీ అనేక రకాల ఉత్తేజక రమైన ప్రయోజనాలు మరియు నివారణ నిర్వహణ తనిఖీలను అందిస్తుంది. 'ఇసుజు కేర్' యొక్క చొరవ, మాన్‌సూన్ క్యాంప్ అన్ని ఇసుజు అధీకృత డీలర్ సర్వీస్ అవుట్‌లెట్‌లలో డిసెంబరు 9 - 14వ తేదీ మధ్య (రెండు రోజులు కలుపుకొని) నిర్వహించ బడుతుంది. ఈ కాలంలో, కస్టమర్లు తమ వాహనాలకు ప్రత్యేక ఆఫర్‌లు, ప్రయోజనాలను కూడా పొందవచ్చు 'ఇసుజు కేర్' చొరవతో వింటర్ క్యాంప్ నిర్వహించబడుతుంది.

పారాషూట్ అలోవేరాతో పెళ్లి వేడుకకు సిద్ధంగా ఉండే శిరోజాలను పొందండి

విశాలాంధ్ర -విశాఖపట్నం: పెళ్లి వేడుకలకు సిద్ధంగా ఉండే శిరోజాలను పారాషూట్ అలోవేరా తో పొందచ్చని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు.సంగీత్, మెహెందీ, గ్రాండ్రిసెప్షన్ వంటి కార్యక్రమాల నేపథ్యంలో మీరు మీ శిరోజాలను జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. పారాచూట్ అడ్వాన్స్‌డ్ అలోవెరాఎన్‌రిచ్డ్ కోకోనట్ హెయిర్ ఆయిల్ అనేది అలోవెరా యొక్క కండిషనింగ్ పవర్,కోకోనట్ బేస్డ్ హెయిర్ ఆయిల్ పోషణనుమిళితం చేసి చింపిరిని నియంత్రించడానికి, మీ జుట్టును మృదువుగా చేయడానికి జిడ్డులేని సరళమైన ఎంపికన్నారు.అలోవెరాతో కూడిన కొబ్బరి ఆధారిత హెయిర్ ఆయిల్యొక్క ప్రత్యేకమైన మిశ్రమం మీ జుట్టు లోపల 10 పొరల వరకు లోతుగాచొచ్చుకుపోవడానికి వీలు కల్పిస్తుందన్నారు. (డిస్‌క్లెయిమర్- బేసిస్టెక్నికల్ స్టడీ). అది మీ జుట్టును మృదువుగా చేస్తుందన్నారు. అలోవెరా మీ జుట్టు యొక్క మొత్తం ఆరోగ్యాన్నిమెరుగుపరచడానికి ఒక గొప్ప పదార్థంగా ప్రసిద్ధి చెందిందన్నారు. దాన్ని కలిపినప్పుడు, కొబ్బరి యొక్క తీవ్రమైన పోషణ, అలోవెరా కండిషనింగ్ప్రయోజనాలు చింపిరిని నియంత్రించడంలో మీకు సహాయపడతాయి, ఫలితంగా మృదువైన, నిర్వహించదగిన జుట్టు ఏర్పడుతుందన్నారు.

కనకమహాలక్ష్మిని దర్శించుకున్న వాసుపల్లి కుటుంబం

విశాలాంధ్ర – విశాఖ సిటీ: దక్షిణ నియోజకవర్గం బురుజుపేటలోవెలిసిన ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారిని మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ శుక్రవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అమ్మవారికి స్వహస్తాలతో ప్రత్యేక పూజలు చేసి వేడుకున్నారు. మార్గశిర మాసోత్సవాలు సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. ప్రతి ఏటా అమ్మవారికి మార్గశిర మాసోత్సవాలు ఘనంగా నిర్వహిస్తారన్నారు. విశాఖను చల్లని చూపులతో కాపాడే కనకమహాలక్ష్మి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదలకు, పార్టీకి అండగా సంక్రాంతి అనంతరం శ్రీకారం చుట్టిన "జనంలోకి జగన్" కార్యక్రమం విజయవంతం కావాలని అమ్మవారిని ప్రార్థించారు. అలాగే జగనన్న కుటుంబానికి, దక్షిణ నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు అమ్మవారి కరుణాకటాక్షం కలిగి ఉండాలని వాసుపల్లి గణేష్ కుమార్ ఆకాంక్షించారు. వాసుపల్లి గణేష్ కుమార్ సతీమణి ఉషారాణి, పెద్ద కుమారుడు సూర్య, సౌందర్య రాశి దంపతులు, చిన్న కుమారుడు సాకేత్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

కేంద్రం మూల్యం చెల్లించుకోక తప్పదు

విశాలాంధ్ర – పెందుర్తి : కార్మికులకు అన్ని విధాల అన్యాయం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని వైయస్సార్ ట్రేడ్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, పోర్టు లేబర్ యూనియన్ ఉపాధ్యక్షుడు గోవింద పట్నాయక్ అన్నారు. దేశంలో మేజర్ పోర్టులను ప్రైవేటుకరించేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నించడం దారుణమని ఆయన విమర్శించారు. అలాగే కేంద్ర సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలు ఇవ్వకుండా వేధిస్తోందని మండిపడ్డారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి కార్మికుల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకుంటే కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా ఈనెల 17 నుండి సమ్మె చేపట్టడానికి యాజమాన్యాలకు నోటీసులు ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు.

రెవెన్యూ సదస్సులను వినియోగించుకోండి

విశాలాంధ్ర – ఆనందపురం: రైతులందరూ రెవెనూ సదస్సులను వినియోగించుకోవాలని భీమిలి ఆర్డీఓ భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్ కోరారు. శుక్రవారం మండలంలోని గొట్టిపల్లి గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు గ్రామంలో ఉన్న భూ సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. తహాశీల్దార్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులను ఈ నెల 6 నుండి జనవరి 8 వరకు మండలంలో అన్ని పంచాయతీల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి 45 రోజుల్లో పరిష్కారం చేయనున్నట్లు ఆయన వివరించారు. ఈ సదస్సులో 15 మంది రెవిన్యూ సమస్యలపై అధికారులకు వినతిలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే (డిఐఓఎస్) కొండలరావు, డిప్యూటీ డిటీ చేతన్ కుమార్, ఆర్ఐ రీటా, ఎస్సై సంతోష్, వీఆర్వో సుమలత, మాజీ సర్పంచ్ కోరాడ నాయుడు బాబు, నాయకులు ఎర్ర అప్పలనాయుడు (బన్నీ), కోరాడ తమ్మునాయుడు, బంటుపల్లి బంగారు నాయుడు, డీపీ రాజు తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్

విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం: డా.బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఎల్ ఐ సీ బిల్డింగ్ జంక్షన్‌లో గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద డా.బి.ఆర్. అంబేద్కర్ మాజీ మంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మేయర్ శ్రీమతి హరి వెంకటకుమారి, మాజీ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, చింతలపూడి వెంకటరామయ్య, అన్నంరెడ్డి అదిప్ రాజ్, పార్టీ కార్యాలయం పర్యవేక్షకులు రవి రెడ్డి, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, రాష్ట్ర అనుబంధం విభాగం అధ్యక్షులు జాన్ వెస్లీ, పేర్ల విజయ చంద్ర పార్టీ ముఖ్య నాయకులు వుడా రవి, మొల్లి అప్పారావు, ద్రోణం రాజు శ్రీ వత్సవ, పేడాడ రమణి కుమారి, నడింపల్లి కృష్ణంరాజు, సతీష్ వర్మ, రామన్న పాత్రుడు, అల్లంపల్లి రాజాబాబు, సుజాత సత్యనారాయణ, దేవరకొండ మార్కండేయులు, మారుతి ప్రసాద్, బోని బంగారు నాయుడు, తుల్ఫి చంద్ర శేఖర్, కార్పొరేటర్లు బిపిన్ కుమార్ జైన్, శశికళ, రెయ్యి వెంకట రమణ, పళ్ళ దుర్గ, లింగం శ్రీను, కనక రెడ్డి, బి.పద్మావతి, శంకవరం ప్రసాదు, అప్పన్న తదితరాలు పాల్గొన్నారు.

జీవిఎంసిలో : బడుగు బలహీన వర్గాల అభ్యుదాయానికి ఎంతో కృషి చేసిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిరస్మరణీయుడని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, అదనపు కమిషనర్లు డి.వి.రమణమూర్తి, ఎస్.ఎస్. వర్మ లతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి వారి ఉన్నతకి ఎంతో కృషి చేసిన మహాత్ముడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని, ఎన్నో అవమానాలు ఎదుర్కొని ఎందరికో స్ఫూర్తినిచ్చి భారత రాజ్యాంగ నిర్మాతగా దేశ ఔన్నత్యాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి అని అభిప్రాయపడ్డారు.

జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రముఖ భారతీయ న్యాయవాది, అర్థశాస్త్రవేత్త, రాజకీయనేత, సంఘసంస్కర్త అని తెలిపారు. ఆయన అంటరానితనము కుల నిర్మూలన కొరకు ఎంతో కృషి చేశారని, ఆయన బాల్యంలో ఎన్నో అవమానాలు పడ్డారని, భారతదేశంలో ప్రతి ఒక్కరూ ఉన్నత స్థితిలో ఉండాలనే ఉద్దేశంతో భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీకి అధ్యక్షత వహించారన్నారు. రాజ్యాంగ ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలని ఉద్దేశంతో అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా రాజ్యాంగాన్ని రచించారని కమిషనర్ తెలిపారు. అనంతరం డిప్యూటీ మేయర్, అదనపు కమిషనర్లు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో యు.సి.డి-పిడి పి.ఎమ్.సత్యవేణి, డిపిఓ ఫణిరామ్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్సు సి.వాసుదేవ రెడ్డి, అసిస్టెంట్ ఎగ్జామినర్ ఆదినారాయణ, జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

భీమిలి: దేశానికి స్వాతంత్ర్యం అనంతరం దేశ ప్రజల సౌభాగ్యం కోసం నూతన రాజ్యాంగాన్ని రూపొందించిన మహోన్నత వ్యక్తి డా. బి.ఆర్.అంబేద్కర్ అని భీమిలి జోన్ 3వ డివిజన్ అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా భీమిలి పట్టణ టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన గంటా నూకరాజు డైట్ జంక్షన్లో ఉన్న అంబేద్కర్ నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దళిత బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన గొప్ప దార్శనికుడు అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాసరపు నాగరాజు, మారోజు సంజీవకుమార్, వాడమొదలు సత్యారావు, సంకురుభక్త జోగారావు, జలగడుగుల మురళి, కుప్పిల గురుమూర్తి, కొక్కిరి అప్పన్న, అర్ధపాకల గురునాథ్, నొల్లి రమణ, రాజగిరి రమణ, గండిబోయిన పోలిరాజు, హిందీ ప్రేమ మండలి అధ్యక్షులు కృష్ణ రావు మాస్టారు, మహేష్, గూడుపు రాజు, వియ్యపు పోతురాజు, అప్పికొండ నర్సింగరావు, శ్రీనివాసరావు మాస్టర్, మట్టా దాసు, కొక్కిరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





అంబేద్కర్ కాలనీలో

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి భీమునిపట్నం మార్కెట్ యార్డ్ ఎదురుగా అంబేద్కర్ కాలనీలో కులం వివక్ష పోరాట సంగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు భాగం లక్ష్మి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు వ్యవస్థాపకులు భాగం గోపాలరావు, బోనీ సన్నీ బాబు, బోనీ నర్సింగరావు, బోనీ శివ, తిరుకోటి లక్ష్మి, కోరాడ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

జీవీఎంసీ జోనల్ -1 కార్యాలయం వద్ద

డా.బి.ఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా జి.వి.ఎమ్.సి. జోన్-1 జోనల్ కార్యాలయంనందు జోనల్ కమీషనరు పి.ప్రేమ ప్రసన్న వాణి ఘన నివాళు లర్పించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. కార్యక్రమంలో జోనల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

భీమిలి ఎస్‌విఎల్‌ఎన్‌ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆర్ట్స్, ఎన్‌ఎస్‌ఎస్ విభాగాల ఆధ్వర్యంలో భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ విష్ణుమూర్తి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ అధ్యాపకులు కె.పార్వతి దేవి, వేంకటేశ్వరరావు, భాను బాబాసాహెబ్, ఎన్‌ఎస్‌ఎస్ ఆఫీసర్ అప్పలనాయుడు, అకడమిక్ కోఆర్డినేటర్ డా. బి.సహదేవుడు, ఐక్యుఏసి కోఆర్డినేటర్ ఆర్.ప్రసాద్‌రావు, డి.మాధురి, వై.శ్రీనివా సరావు, డా.విద్యాసాగర్, డా.గౌరీశంకర్, కుమార్ పాల్గొన్నారు.

మల్కాపురం: విశాఖ పశ్చిమ నియోజకవర్గం 59వ వార్డు కొత్తనక్కవానిపాలెం విఐసిఎల్‌యు కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి దేవర అప్పలరాజు ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు నరేంద్ర, దేవర శ్రీనివాస్, పెద్దాడ గిరీష్, గొలగాని వెంకటరమణ, ఆమిసెట్టి వెంకటేష్, ఉరుకూటి శ్రీనివాస్, ఆడారి లక్ష్మీనారాయణ, నక్కా అప్పలరాజు, వంకా ముసిలి నాయుడు పాల్గొన్నారు.

పెందుర్తి: భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా"అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జీవిఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు, బిజెపి పెందుర్తి నియోజకవర్గం కన్వీనర్ గొర్లె రాము నాయుడు ఘన నివాళు

లర్పించారు. పెందుర్తి ఎంపీడీవో ఆఫీస్ వద్దగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బిజెపి నేతలు అంబేద్కర్ దేశానికి అందించిన సేవలను ప్రస్తుతించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ అట్టడుగు వర్గాల భాగ్యవిధాత అని,యావత్ జాతికి నిత్య స్ఫూర్తి ప్రధాత అని కొనియాడారు. భారత రాజ్యాంగ స్ఫూర్తితో ప్రధాని నరేంద్ర మోడీ పాలన సాగిస్తున్నారని తెలిపారు నాయకులు రాజేష్ , రమణ ,మండల అధ్యక్షులు చిట్టిబోయిన శంకరరావు,యువమోర్చా అధ్యక్షులు ఎ.శ్రీకాంత్,చిక్కాల సతీష్, ఆర్.దుర్గాప్రసాద్ ,కెవిఆర్.లక్ష్మి,కె.మాధవి,గోవిందరావు,కొత్తపల్లి అప్పలరాజు,విద్యాసాగర్,ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

తగరపువలస: జీవీఎంసీ 1వ వార్డు పాత మున్సిపాలిటీ 8వ వార్డ్ శ్రీనగర్ కాలనీలో డా. బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి ఘనంగా

నిర్వహించారు. జీవీఎంసీ 1వ వార్డ్ జనసేన పార్టీ అధ్యక్షురాలు పరిమి భువనేశ్వరి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ప్రీతం కృష్ణ, పందిరి తారకేష్, పందిరి రాజు, మామిడి భీమ శ్రీనివాసరావు, ముక్కాల నాగరాజు, కంఠ వెంకటరమణ, పందిరి ప్రవీణ్ కుమార్, కంఠ పైడిరాజు, పందిరి ఈశ్వరరావు, చిల్ల చంద్రమ్మ, కంఠ సత్యమూర్తి తదితరులు పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా జ్ఞానాపురం జే ఎన్ ఎన్ యు ఆర్ ఎం కాలనీ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పలు సంఘాల నేతలు పూలమాలువేసి ఘనంగా నివాళు లర్పించారు. భారత సామాజిక వ్యవస్థలో నెలకొని ఉన్న అంటరానితనాన్ని, కులవక్షతను, అవిద్యను, పేదరికాన్ని నిర్మూలించే లక్ష్యంతో బాబా సాహెబ్ అంబేద్కర్ జీవితాంతం కృషి సాగించారని వక్తలు గుర్తు చేశారు. ప్రజాస్వామ్య, సార్వభౌమ, గణతంత్ర, లౌకిక, సామ్యవాద హక్కుల

పరిరక్షణకై విస్తృత ప్రచార, ఆందోళనా ఉద్యమాన్ని నిర్వహిస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ విశాఖ విజయనగరం ఏరియా కమిటీ అధికార ప్రతినిధి ఆ పార్టీ సీనియర్ నాయకులు వై కొండయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షులు టి. శ్రీరామమూర్తి, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. వెంకటేశ్వర్లు, పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షులు ఎస్ వెంకటలక్ష్మి, మురికివాడ నివాసుల సంక్షేమ సంఘం ఎం ఎన్ ఎస్ ఎన్ నగర పూర్వ అధ్యక్షులు కే రవికుమార్, నగర కన్వీనర్ ఈసర లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం నొవాటెల్‌లో శుక్రవారం జరిగిన నేషనల్ కాంక్లేవ్ ఆన్ డీప్ టెక్ ఇన్నోవేషన్ సదస్సులో పాల్గొని, టెక్నాలజీ పరికరాలను పరిశీలిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.